


# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం । 01 । జూలై । 2023 । పేజీలు : 7




# దశాబ్దాల నిరీక్షణకు తెర

**పోడు రైతుల మోముల్లో చిరునవ్వు**
**పోడు పట్టాలు పంపిణీ చారిత్రాత్మకం**
**- ఎంఎల్ఏ లు, జిల్లా అధికారులు**
**పట్టాలు పంపిణీ చేసిన మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్**



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 30 (మనంప్రతినిధి):** జిల్లాలో నేడు సుదీర్ఘమైనటువంటి ఒక కసరత్తు తర్వాత పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం చేసుకోవడం చాలా సంతోషకరమని జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవంబర్ 8 2021 న ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు దరఖాస్తులు తీసుకోవడం మొదలుపెట్టినట్లు చెప్పారు. ఒక నెలరోజుల వ్యవధిలో గ్రామ గ్రామానికి తిరిగి 726 హాబిటేషన్లలో మనం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని చెప్పారు. ఈ దరఖాస్తులు స్వీకరించిన తర్వాత పక్కా ప్రణాళికతో పోడు ప్రక్రియ పారదర్శకంగా జరగడానికి 350 టీములని నియమించామన్నారు. ప్రతి టీంలో ఒక గ్రామపంచాయతీ సెక్రటరీ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, ఎఫ్ఆర్సి మెంబర్స్ అండ్ చైర్మన్ సభ్యులుగా ఈ టీంలు గ్రామస్థాయిలో వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. గ్రామస్థాయి సర్వే పారదర్శకంగా జరగడానికి పర్యవేక్షణ కోసం మండల స్థాయిలో స్పెషల్ ఆఫీసర్లను కూడా వేయడం జరిగిందని చెప్పారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపీవో మరియు ఎఫ్ఆర్ఓ ఇలా అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ మండల స్థాయిలో పర్యవేక్షణ తదుపరి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరిగినట్లు ఆ యి ం న్ వివరించారు.ఎన్నో ఏళ్లుగా గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యల పరిష్కారం లభించి వారి కలలను సహకారం చేసుకునే రోజు వచ్చిందని అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నాడు పాలవంచలోని సుగుణ గార్డెన్ లో పోడు పట్టాల పుస్తకముల పంపిణీ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు ఇటు అధికారులు ఫారెస్ట్ అధికారులు ఆటంకం కలిగిస్తూ వారు పంటలు సాగు చేసుకోకుండా అడ్డుపడుతుండడంతో 6లో..



# ఖమ్మం నుండే బిఆర్ఎస్ పతనం ప్రారంభం

- జులై 2 న తెలంగాణ జన గర్జన సభకు రాహుల్ గాంధీ
- ఆటంకాలు కలిగిస్తే అడ్డుకుంటాం...తొక్కవేస్తాం
- బిఆర్ఎస్ ఆవిర్భావ సభ కంటే 10 తలలు ఎక్కువనే వస్తాయి
- ఖమ్మంలో 10 కి 10 సీట్లు ఖాయం
- ఈసారి ఒంటికన్ను శివరాసన్ ను ఇంటికి పంపిస్తాం
- ఖమ్మానికి రేణుక , భట్టి రెండు కళ్ళు- శీనన్న మూడో కన్ను
- టీపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి
- సభా ఏర్పాట్లు పరిశీలన, సంతృప్తి వ్యక్తం

మిగతా 6లో..

# ఆటంకాలు కల్పిస్తే కార్యకర్తలు ఆగుతారా...

**- పాదయాత్రలో వెలుగుచూసిన సమస్యలను మ్యానిఫెస్టోలో పెడతాం**
**- అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం**
**- రానున్నది ఇందిరమ్మ రాజ్యమే**
**- సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క**
**- పొన్నెకల్లులో పాదయాత్ర పైలాన్ ఆవిష్కరణ**
**- రేపటితో పాదయాత్ర ముగింపు**





**ఖమ్మం, జూన్ 30(మనం న్యూస్) :** పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో జూలై 02న నిర్వహించే రాహుల్ గాంధీ జనగర్జన సభకు ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా, కాంగ్రెస్ కార్యకర్తలు కదం తొక్కుతూ కదిలి రావడం ఖాయమని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. లక్షల మందితో సభ విజయవంతం అవుతుందన్నారు. బహిరంగ సభకు వాహనాలు ఇవ్వకుండా వాటి యజమానులను అధికారులతో బెదిరింపులకు బిఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడటాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికారాన్ని ప్రయోగించి బెదిరింపులకు పాల్పడి వాహనాలు రాకుండా అడ్డుకుంటారేమో కానీ మా కాంగ్రెస్ కార్యకర్తలకు కాళ్లు ఉన్నాయి పాదయాత్రగా వచ్చే లక్షల మంది కార్యకర్తలను అడ్డుకోవడం ఈ ప్రభుత్వంతో కాదన్నారు. అధికార మదమెక్కి ప్రజా సంపదను దోపిడీ చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి పాదయాత్ర జరుగుతోందన్నారు. దొరలు తెలంగాణ సంపదను దోపిడీ చేయడానికి కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వలేదని, తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు బాగుండాలని తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలు, లక్ష్యాలు నెరవేరాలని తల్లి సోనియమ్మ తెలంగాణ ఇచ్చిందన్నారు. పాదయాత్ర చేసిన గ్రామాల్లో ఆ ప్రజలకు మాట ఇచ్చి వచ్చాను, వారి సమస్యలు తప్పని సరిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చాను. ఆదివాసి బిడ్డలకు తిరిగి పోడు భూములపై హక్కులు కల్పిస్తామని, కొలువులు రాక గడ్డాలు పెంచుకొని రోడ్ల మీద తిరుగుతున్న యువతను చూసి గుండెలు పగిలి రోధిస్తున్న తల్లిదండ్రులకు వారి ఆకాంక్షలు నెరవేర్చుతానని, బీటెక్, ఎంబీఏ పూర్తి చేసి కొలువులు లేక పెళ్లిళ్లలో క్యాటరింగ్ చేస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తామని మాట ఇచ్చి వచ్చానన్నారు. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి ప్రతి సంవత్సరం రిక్రూట్మెంట్ క్యాలెండర్ ను ప్రకటన చేస్తామన్నారు. పాదయాత్రలో వచ్చిన సమస్యలను ఎజెండాగా చేసుకొని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచి అధికారంలోకి రాగానే వాటిని 6లో..

# గిరిజనులకు పోడు భూముల పట్టాభిషేకం....

## మాట నిలుపుకున్న ఘనుడు ముఖ్యమంత్రి కేసీఆర్

## గిరిజన జాతి చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయం : ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ నాయక్

**ఇల్లందు జూన్ 30 (మనం న్యూస్) :** ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కొత్తగూడెం డివిజన్ పాల్వంచ లో సుగుణ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన పోడు భూములకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించిందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 30 సోమవారం నాడు పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ నేడు పోడు భూములకు పంపిణీ చేస్తున్న పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాల్వంచలోని సుగుణ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన పోడు భూములకు పట్టా పాస్ పుస్తక పంపిణీ కార్యక్రమానికి. తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు ఆర్థిక శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి తన్నీరు హరీష్ రావు కి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఘన స్వాగతం పలకడం జరిగింది..తొలుత సభలో నిన్న అకాల మరణం చెందిన వేద సాయిచంద్ మృతికి నివాళిగా రెండు నిమిషాల పాటు సభ మౌనం పాటించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...దశాబ్దాల పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ గిరిపుత్రులకు భూపట్టాలు అందించి వారిని యాజమాన్యాలుగా చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న ఈ యొక్క నిర్ణయం ఒక చారిత్రక అధ్యాయమని చరిత్రలోనే ఒక మైలురాయిగా మిగిలి పోతుందని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అభిప్రాయ పడుతూ, పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినందుకుగాను ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలియజేశారు... గిరిజన జాతి చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయమని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కొనియాడారు . రాష్ట్రం ఆవిర్భవించే సమయానికి ముందే పోడు సాగు పై ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్న ఆదివాసి గిరిజన కుటుంబాలకు పట్టాలను పంపిణీ చేయాలని నిర్ణయిస్తున్నట్లుగా ముఖ్యమంత్రి



కేసీఆర్ పలు సందర్భాల్లో పేర్కొనడమే కాకుండా ఆ దిశగా అడుగులు వేస్తూ గ్రామసభలతో తీర్మానం చేపించి నేడు పట్టాలు అందజేయడం అనేది గొప్ప విషయం పని పొగిడారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4,06,369 ఎకరాలు1,51,146 మంది లబ్ధిదారులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం చేయడం హర్షించదగ్గ విషయం ఆనందం వ్యక్తపరిచారు, అడవి బిడ్డలకు అండదండగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ హర్షం వ్యక్తం చేశారు.. తెలంగాణ రాష్ట్రంలోనే ఇల్లందు నియోజకవర్గంలో నుండి 15,598 పోడు భూములకు పట్టాలు అందుకోవడమనేది హర్షించదగిన విషయం కొనియాడారు, ఇందుకుగాను ముఖ్యమంత్రి కేసీఆర్ కి మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు కి రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్, కి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యేలు వనమా వెంటేశ్వరరావు, మెచ్చ నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , ఐ టి డి ఏ, పి ఓ. గౌతమ్ పొట్రు , జిల్లా ఫారెస్ట్ అధికారి రంజిత్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు , జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ , ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

## కేటీఆర్,హరీష్ కోసం నాయకులను నిర్బంధిస్తారా?

## ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదళ్ల సత్యం

**ఇల్లందు జూన్ 30 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం, ఇల్లందు మహబూబాబాద్. జిల్లాలలో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్, పివైఎల్ ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టుచేయడాన్ని అఖిల భారత రైతు.కూలీ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదళ్ల సత్యం . ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బానోతు ఊక్లా,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లాఉపాధ్యక్షురాలు పెద్దగోని ఆదిలక్ష్మి,సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఏరియా కమిటీ సభ్యులుమోకాళ్ళమురళీకృష్ణ,యువజన సంఘం నాయకులు గౌని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న,కల్తీ వెంకటేశ్వర్లు తదితరులను గతరాత్రి పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం ఏ కార్యక్రమం చేపట్టిన వారి కార్యక్రమాలకు ఎవరో అడ్డు వస్తారని వారి ఊహలకు అదుపుగా లేని పరిస్థితిని సృష్టించి పోలీసులు చేతిలో ఉన్నారని ఇస్తాను సారంగా వ్యవహరిస్తూ వారు నిర్వహించబోయే కార్యక్రమాలకు అడ్డువస్తారనే నెపాన్ని అడ్డుపెట్టుకొని పోలీసులచే అక్రమ అరెస్టులు చేయించడం ఎంతవరకు కరెక్ట్ అని వారు ప్రశ్నించారు. నిజంగా మేము ఆపదలుచుకుంటే మీ అరెస్టులు మమ్మల్ని ఏం చేయగలుగుతాయి ఎక్కడ ఆపగలుగుతాయి పోలీసులు ఎంతమంది ఉన్నారు ప్రజలు ఎంతమంది ఉన్నారు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని వారు హెచ్చరించారు. ప్రతి కార్యక్రమంలో మీరు ఎలా చేసుకుంటూ పోతే ఒకసారి ప్రజలు తిరగబడితే పరిస్థితి ఎలా ఉంటుంది అనేది పాలకవర్గ ఊహకే వదిలేస్తున్నాం. పోడుభూముల పట్టాలకొరకు గత 50 ఏండ్లుగా సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి ఆదివాసి ప్రజలకు అండగా ఉద్యమాల నిర్వహించిందని పోడు పట్టాల పంపిణీ చేస్తూ ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైందని ఆయన అన్నారు. నిర్బంధాన్ని నమ్ముకుని



అరెస్టులు,జైలతోఉద్యమాలనుఅణిచివేయటం సాధ్యంకాదని కేసీఆర్ దొర గుర్తిస్తే మంచిదని ఆయనహెచ్చరించారు.కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లాలో అరెస్టు చేసిన న్యూ డెమోక్రసి,ప్రజా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు వీరితోపాటు కాచానపల్లిలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు కాంపాటి పృధ్విని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు ఇది ఎలా ఉండగా ఇల్లందు పట్టణంలో: ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమ నా ల. లక్ష్మయ్య . రాష్ట్ర కార్యదర్శి ఈసం నర్సింహారావు ని. 29.6.2023.రాత్రి 9 గంటలకు ఇల్లెందు పోలీసు వారు అక్రమ అరెస్టు చేసినారు దీని తీవ్రంగా ఖండిస్తున్నాం. శుక్రవారం 30.6.2023 న పోడు భూముల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకుంటారని అరెస్టు చేశారు.. వారిని ఇద్దరినీ తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నాము లేనివెడల పోరాటం చేయక తప్పదు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తెలంగాణ రాష్ట్ర కమిటీ నుండి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం ఖండిస్తున్నాం. అని తుడుం దెబ్బ నాయకులు ఆవేదన వ్యక్తం

# ఇండ్ల స్థలాల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి

## టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్



**దమ్మపేట, జూన్ 30(మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీనీ వీలైనంత త్వరగా పూర్తిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుని భద్రాద్రి జిల్లా టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, ఐజేయూ సభ్యులు చంద్ర నరసింహారావు, టీన్యూస్ ఉమ్మడి జిల్లాల బ్యూరో వెన్నబోయిన సాంబశివరావు, తెంజు జిల్లా అధ్యక్షుడు వట్టికొండ రవి, తెంజు జిల్లా కార్యదర్శి సిహెచ్ వి నరసింహారావు, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు చెంగపోగు సైదులు, తెంజు ప్రచార కార్యదర్శి కృష్ణంరాజు, జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి, కనుకు రమేష్, కెరటం శ్యామ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి హరీష్ రావు వీలైనంత త్వరలో జిల్లాలో ఉన్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు

# నిరంకుశ పాలన కొనసాగిస్తే పతనం తప్పదు

## – పొంగులేటి సభను అడ్డుకోవాలని చూడటం మీ తరం కాదు



**పినపాక,జూన్ 30(మనం న్యూస్ ):** జులై 2 న జరిగే పొంగులేటి సభకు బస్సులు ఇవ్వట్లేదని పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మండిపడ్డారు. శుక్రవారం పినపాక మండలం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో గల జీవీఆర్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.జులై 2న చేపట్టిన పొంగులేటి శ్రీనన్న తెలంగాణ ప్రజాజన గర్జన సభకు ఆర్టీసీ బస్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కావాలనే శ్రీనన్న సభకు ఆర్టీసీ బస్సులు పెట్టకుండా ఆడుకుంటుందని, ఈ నిరంకుశ పాలనా తీరు మార్చుకోకుంటే రానున్న రోజుల్లో ప్రజాల చేతులో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రతి గ్రామం నుండి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు చెప్పిన పొంగులేటి అభిమానులు స్వచ్ఛందంగా ఖమ్మం సభకు బయలుదేరి వస్తారని, కుయుక్తులతో బహిరంగసభను సభను అడ్డుకోవాలని చూడటం బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల కాదన్నారు. ఒకపక్క గ్రామాల్లో తిరుగుతూ కార్యకర్తలను సంక్షేమ పథకాలు తీసేస్తామని బెదిరిస్తూ సభకు వెళ్లకుండా అడ్డుపడుతున్నారన్నారు. ప్రజాదరణ కలిగిన నాయకుడు పొంగిలేని శ్రీనివాస్ రెడ్డి అని ఆయన సభను అడ్డుకోవాలని చూడడం వినాశానికే అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా జూలై 2 తేదీన జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. పొంగులేటి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో రాష్ట్రంలో పెను ప్రకంపనలు ఏర్పడతాయని తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీకి పతనం ప్రారంభమైందని మరికొద్ది రోజుల్లో ఈ పాలన అంతమవుతుందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఉడుముల లక్ష్మారెడ్డి, పొట్లపల్లి ఉప సర్పంచ్ కస్తూరి లింగయ్య , పేరం వెంకటేశ్వర్లు, ఉడుముల రవి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కొమరం రాములు,సమ్మయ్య, నవాతి శ్రీను, బండారు సాంబయ్య, రామ్మోహన్, పాల్గొన్నారు

# పాదయాత్రగానైనా జనగర్జనకు తరలి వెళ్తాము

## నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు



**మణుగూరు జూన్ 30 (మనం న్యూస్) :** మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అధ్యక్షులు పిరినాకి నవీన్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేశం లో నియోజకవర్గ కోఆర్డినేటర్ కటబోయిన నాగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు బట్ట విజయగాంధీ హాజరై మాట్లాడుతూ జులై 2న ఖమ్మం కేంద్రంగా జరగబోయే పీపుల్స్ మార్చ్ భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు అలాగే పొంగులేటి కాంగ్రెస్ పార్టీ చేరిక ఆహ్వాన సంయుక్త సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొంటారు కావునా నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులంతా వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన జనగర్జన సభను ఆపలేరు అని వాహనా యాజమనులను బెదిరింపులకు పాలడుతున్నారు. ఖమ్మం సభను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర గా తరాలడానికి సిద్ధంగా వున్నారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోర్సా ఆనంద్, బి సి సెల్ నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ లతీఫ్ ,కన్నెబోయిన లాలూ, టౌన్ నాయకులు బోనగిరి శివ, మధు,మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జానపాటి వేణు, షకీల్, తాటి సత్యనారాయణ, బొర్రా శ్రీను, యువజన కాంగ్రెస్ నాయకులు నవీన్, నాగరాజు, తాటి సత్యనారాయణ,శివ పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే మళ్లీ గో అక్రమ రవాణా


## బక్రీద్ స్పెషల్ పశు రవాణా

## పండుగ పేరుతో రవాణాకు కొంచే గ్యాప్

## అధికారుల ఆదేశాల మేరకే గో రవాణా ఆగేనా, లేక ముందుగానే జరిగేనా



**చర్ల, జూన్ 30 (మనం న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో ప్రతిరోజు పశువల రవాణా జరుగుతుందనే విషయం విదితమే. చర్ల మండలంలో మర్చి నెలలో పంచాయతి వేలం పాటలను మేజర్ గ్రామపంచాయతి ఆద్వర్యం లో పీసా గ్రామసభ ఆదేశాల ప్రకారమే వేలం పాటలను నిర్వహించడం జరిగింది.పశువుల పాటను ఇరవై ఏడు లక్షలకు కైవసం చేసుకున్నాడు పాటదారుడు. వివరాల్లోకి వెళితే ...మార్చి లో కొత్త పాటకు గ్రీన్ సిగ్నెల్ ఇచ్చిన మేజర్ గ్రామ పంచాయతీ అసలు అక్రమ రవాణా ను అరికట్టాలి అనే ఆలోచను మరిచి ఎంత సేపు ఆదాయం అంటూ లెక్కలు వేసుకుంటూ చట్టాలను ప్రక్కకు పెట్టింది.బక్రీద్ కి పశు రవాణా నిల్ బక్రీద్ పండుగకు పది రోజులు వుంది అనగానే పశువుల అక్రమ వ్యాపారం మండల కేంద్రంలో నిలిపివేసారు. అధికారుల ఆదేశాల మేరకు రవాణాను నిపిలివేసార లేక వ్యాపరస్తులే రెయిన్ సీజన్ ను దృష్టి లో పెట్టుకొని బక్రీద్ పేరుతో కొంచెం గ్యాప్ ఇచ్చారా లేక అక్రమ పశు రవాణాకు అడ్డుకట్ట వెయ్యబోతున్నర అనేది జులై మొదటివారం లో తెలుస్తుంది .



**అక్రమంగా పశువుల రవాణా.. దర్జాగా చీకటి దందా...**

నోరులేని మూగజీవాలను అక్రమంగా తరలించి వ్యాపారం చేసే మాఫియాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.బహిరంగ జరుగుతున్న ఈ రవాణా చిన్న గ్రామాల వద్ద మొదలై పక్క రాష్ట్రలకు ఎగుమతి జరుగుతుంది. చర్ల మండలం పశు వ్యాపారానికి ప్రధాన అడ్డ అవడంతో చర్ల నుండి మొదలై వెంకటాపురం, ములుగు, వరంగల్ మీదుగా మూగజీవాల రవాణా హైదరాబాద్ కు చేరుకుంటుంది. హైదరాబాద్ వరకు ఈ రవాణాను డీసీఎం కంటైనర్ టాటా ఏసీ బొలెరో వంటి వాహనాల ద్వారా వీటిని తరలిస్తున్నారు. ఒక్కొక్క వాహనంలో 20 నుండి 30 పశువులను రవాణా చేస్తున్న అధికారులు మాత్రం మండల కేంద్రమైనటువంటి హెడ్ క్వార్టర్ లో ఇప్పటివరకు ఒక కేసును కూడా నమోదు చేయకపోవడం మండల ప్రజల్లో ఆసక్తిగా మారింది.గతంలో వున్నా విధులు నిర్వహించిన తహసీల్దార్ రూల్స్ ప్రకారంగా రాత్రి వేళలో కాకుండా పగలు మాత్రమే అమ్మకాలు కొనుగోలు జరగాలని అదికూడా చర్ల మండల కేద్రంలో ఆదివారం జరిగే వారంతాపు సంతలో గ్రామపంచాయతీ తీర్మానం లెక్కల ప్రకారం వ్యాపారం జరిగేలా అక్రమ పశు రవాణా రాత్రి వేళల కట్టుదిట్టం చేసాడు. నకిలీ పత్రాలతో రవాణా నిజమేనాపశువులను మాములుగా రవణ చేయాలంటే అవి ఎక్కడినుండో తీసుకొస్తారు ఆ ఊరి గ్రామపంచాయతీ వద్ద నుండి రహదారి ప్రజలు తీసుకోవాలి కానీ అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న వ్యాపారులు నకిలీ రహదారి పాత్రను సృష్టించి గమ్యస్థానానికి చేరు స్తున్నారని ఆరో పణలు వినిపిస్తున్నాయి. రవాణా జరుగుతున్న సమయంలో ఎవరైనా అనుమానంతో ఆపితే వారిని శాంతింప చేసేందుకు ప్రత్యేక బృందం రంగంలోకి దిగి మార్గం మధ్యలో అడ్డుకున్న వారికి పావలా బేడా అప్పచెప్పి వ్యాపారాన్ని కొనసాగితుంది ప్రత్యేక బృందం. కోట్లలో పశు వ్యాపారం గో అక్రమ రవాణా చర్ల మండల కేంద్రంలో రోజుకు కోట్ల టర్న్ అవర్ ను సాగిస్తూ జేబులను నింపుకుంటున్నారు బడా పశు వ్యాపారస్థులు. ఈ వ్యాపారం సీజన్ ను బట్టి రోజుకు 10 నుండి 15 డిసిఎంలు వరకు చిన్న వాహనాలలో 5 నుంచి పది వరకు రవాణాను కొనుగోలు చేసిన వ్యాపారస్తుడు వాహన డ్రైవర్తో గమ్య స్థలాలకు చేరుస్తారు. రోజు కి కనీసం చర్ల నుండి రావణా చేసిన పశువుల నుండి కనీసం ఒక్కో మూగజీవికి నుండి 15 వెలనుండి 30 వెలవరకు ధరను కేటాయించి వాహనానికి 20నుండి 30 వరకు కుక్కి హైదరాబాద్ కు ఎగుమతి చేస్తా లక్షల నుండి కోట్ల రూపాయలను జేబులో నిప్పుకోవడంలో వాళ్ళకి మాత్రమే సాధ్యం.

**అధికారుల నిఘా శూన్యం**

ఎన్నో సంవత్సరాల నుండి ప్రతి రోజు మూగజీవాల చర్ల మండలం కేంద్రంలో వ్యాపారం జరుగుతున్న పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లిన తెలిసి తెలియనట్లు వ్యవహరిస్తూ వారి కనుసన్నలో జరుగుతున్న పట్టించుకోవడం లేదంటూ అనుమానాలు ఏజెన్సీలో వినబడుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి తగిన అక్రమ పశు రవాణా ప్రత్యేక నిగాను ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పొంగులేటి చేరిక సభను విజయవంతం చేయండి



**కారేపల్లి, జూన్ 30(మనం న్యూస్)** ;ఖమ్మం జిల్లా కేంద్రంలో ఆదివారం రాహుల్ గాంధీ సమక్షంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పొంగులేటి వర్గీయులు బొర్ర రాజశేఖర్, పొంగులేటి వర్గం వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ విజయబాయి పిలుపునిచ్చారు. కారేపల్లి మండల కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్స్ లో బుధవారం మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముందుగా కారేపల్లి ప్రధాన రహదారిపై శ అంబేద్కర్ విగ్రహం, సినిమా హాల్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా వైఎస్ఎన్ గార్డెన్స్ వరకు బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో బొర్ర రాజశేఖర్, విజయబాయి మాట్లాడుతూ రెండవ తేదీ ఆదివారం ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ సమక్షంలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కారేపల్లి మండలం నుండి 10 నుండి 15 వేల కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. పొంగులేటి మహాసభకు ప్రజలను రాకుండా అడ్డుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ పార్టీ త్వరలోనే సమాధానం ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుమ్మ రోశయ్య, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్, ఎండి హనీఫ్, ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరి బాయి, ఆదెర్ల స్రవంతి, నాగండ్ల జగన్, మాన్ సింగ్, మండేపూడి సత్యనారాయణ, మస్జిద్ పాష (షేర్), ధోని నాయక్, హేమ్లా నాయక్, నాగులు, సంతోష్, వీరభద్రం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇల్లందు లేబర్ ఆఫీసు, 3న కలెక్టరేట్ ముందు ధర్నాలకు సిద్ధం కండి: సిఐటియు




**ఇల్లందు జూన్ 30 (మనం న్యూస్):** ఇల్లందు సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకత్వంలో వెల్ఫేర్ బోర్డు పరిరక్షణ, స్థానికంగా చనిపోయిన, గాయపడిన, అమ్మాయిల పెళ్ళిళ్ళ కు రావాల్సిన క్లైములు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్నాయి.క్లైముల డబ్బులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ జూలై 1న ఇల్లందు అసిస్టెంట్ లేబర్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించాలని అందులో బిల్డింగ్ వర్కర్స్ అందరూ పాల్గొనాలని సీఐటీయూ జిల్లా నేత అబ్దుల్ నబి పిలుపునిచ్చారు. అలాగే ఇళ్ళు లేని కార్మికులు జూలై 3 న గృహలక్ష్మి పథకం క్రింద జిల్లా కలెక్టరు గారికి ధరకాస్తు చేసుకోవాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక అధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కామ నాగరాజు, మహమూద్, లక్ష్మణ్ పాసీ, సావ్యా నాయక్,కటకం రాజయ్య, సుగుణ, సత్యనారాయణ కోరి,వేంకటేశ్వర్లు,సామెలు,స్వామి, రామన్న,రాము,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఎస్టీ కమిషన్ లో సింగరేణి అధికారులు భూనిర్వాసితుల సమావేశం



**ఇల్లందు జూన్ 30 (మనం న్యూస్) :** మహాశక్తి ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మాలో దిలీప్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారంజీవో ఎంఎస్ నెంబర్ 34 ప్రకారం సింగరేణి భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని కొందరు భూనిర్వాసితులు ఇల్లందు జేకే 5 ఓపెన్ కాస్ట్ ఆర్ అండ్ ఆర్ కాలని నుండి ఢిల్లీలో ఉన్నటువంటి జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. నిర్వాసితుల సమస్యలపై స్పందించిన కమిషన్ శుక్రవారం సింగరేణి అధికారులతో ఢిల్లీలోని జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించింది. నిర్వాసితుల తరపున మహాశక్తి ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మాలోతు దిలీప్ కుమార్ తమ వాదనలు వినిపిస్తూ ఆర్ అండ్ ఆర్ పాలసీలోని కుటుంబం నిర్వచనం ప్రకారం ప్రాజెక్టులోని అన్నీ కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని కమిషన్కు కోరారు.సింగరేణి తరపున డైరెక్టర్ బలరాం ఐ ఆర్ ఎస్ తమ వాదనలను వినిపిస్తూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించామని, ప్రత్యేక కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించలేమని తెలిపారు.ఇరు వాదనలు విన్న కమిషన్ నెంబర్ అనంత నాయక్. కుటుంబం అనగా కచ్చితమైన నిర్వచనం ఏంటో నెల రోజుల్లోగా తెలియజేయాలని డైరెక్టర్ బలరాంకు ఆదేశించారు. అదేవిధంగా ప్రతి ప్రాజెక్టులో ఎన్ని కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చారో ఆ సమాచారాన్ని కమిషన్కు తెలియజేయాలని మాలోత్ దిలీప్ కుమార్ ను కమిషన్ వారు ఆదేశించారు.ఈ సమావేశంలో జిఎం బసవయ్య, నిర్వాస్తులు ఇర్పా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 4 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ : సీఐ



**మణుగూరు, జూన్ 30 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం నందు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గ్రూప్ 4 పరీక్ష పినపాక నియోజకవర్గ మండల కేంద్రమైన మణుగూరు నందు నిర్వహిస్తున్నందున మణుగూరు నందు పరీక్ష నిర్వహించే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని స్థానిక సీఐ ముత్యం రమేష్ తెలియజేశారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నప్పుడు ప్రజలు గుమ్మిగుడి ఉండటం, పరీక్షా కేంద్రాల వద్ద బుక్ స్టాల్స్ జిరాక్స్ సెంటర్లను మూసివేసి ఉంచవలసిందిగా అలాగే పరీక్ష కేంద్రాల వద్ద సంఘాలుగా ఏర్పడి ఉండడం చేయకూడదని అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ ముత్యం రమేష్ తెలియజేశారు.

# విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ



**మధిర,జూన్30(మనం న్యూస్):**మధిర పట్టణంలో జడ్పీహెచ్ఎస్ గరల్స్ హై స్కూల్ పాఠశాల మధిర నందు శుక్ర వారం పాఠశాల విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ చేశారు మ ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ షేక్ ఫాతిమా, పాఠశాల హెచ్ఎం ఎన్ స్వప్న మరియు పాఠశాల బోధన, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బహిరంగ సభకు భారీ జన సమీకరణ

### యాదవ సంఘం జిల్లా నాయకులు దొడ్డ గురవయ్య



**తిరుమలాయపాలెం, జూన్ 30 మనం న్యూస్ :** జులై రెండో తారీఖున ఖమ్మం నగరంలో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు రానున్న రాహుల్ గాంధీ రాష్ట్ర సీనియర్ నాయకులు రేవంత్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు పిండిప్రోలు గ్రామం పరిధిలోని పాపాయిగూడెం వేదుళ్ళ చెరువు రమణ తండా బిసరాజు పల్లి తండా బలరాం తండా బాలాజీ నగర్ తండా కేశవాపురం తెట్టెలపాడు గ్రామాల నుండి భారీగా జన సమీకరణకు స్వచ్ఛందంగా మోటార్స్ సైకిల్ ర్యాలీ ఆటోల్లో భారీగా జనాన్ని తరలిస్తున్నట్లు యాదవ సంఘం జిల్లా నాయకులు దొడ్డ గురవయ్య తెలిపారు బహిరంగ సభకు వచ్చేటటువంటి ప్రజలు కార్యకర్తలు ఏ టువంటి డబ్బులు ఆశించకుండా ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నట్లు ఆయన తెలిపారు రాష్ట్రంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారు అను వార్య కారణాలు వలన టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన అందరు కూడా కాంగ్రెస్ పార్టీకి వస్తున్నట్లు ఆయన తెలిపారు

## మధిర ఆర్టీసీ డిపో ఎదురుగా పొంగులేటి శ్రీనన్న అభిమానులు ఆందోళన

### సభ కు బస్సులను మంజూరు చేయాలి: డా.కోట రాంబాబు



**మధిర,జూన్30(మనం న్యూస్) :** జూలై 2 వ తారీఖున ఖమ్మం లో జరిగే పొంగులేటి శ్రీనన్న తెలంగాణా జన గర్జన సభకు ప్రభుత్వం బస్సులను మంజూరు చేసి మరలా దానిని నిరాకరించడం ప్రభుత్వ మొండి వైఖరి అని నియోజకవర్గ ఇన్చార్జి డా.కోట రాంబాబు అన్నారు. మధిర ఆర్టీసీ డిపో ఎదురుగా శ్రీనన్న అభిమానులు శుక్ర వారం ఆందోళన చేపట్టారు. జన గర్జన సభకు వెంటనే బస్సులను మంజూరు చేయాలని లేదంటే ఆందోళనను ఇంకా ఉద్రతం చేస్తాము అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు బస్సులకు ఇచ్చిన అనుమతి ఇప్పుడు ఎందుకు లేదు అని, ఆర్టీసీ మన అందరిదీ అని అంటారు కానీ ఇక్కడ ప్రభుత్వం మాత్రం విభేదం చూపుతుంది అని అన్నారు. మధిర కు కావాల్సిన 50 బస్సులను మంజూరు చేయాలని లేదంటే నిరసనను ఉధృతం చేస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనన్న మధిర టౌన్ మరియు రూరల్ నాయకులు పాల్గొన్నారు.

## జూలై 2న నిర్వహించే జనగర్జన సభను విజయవంతం చేయండి

### ధరావత్ రామ్మూర్తి నాయక్, కట్ల రంగారావు..



**వైరా.జూన్ 30(మనం న్యూస్ ) :** జూలై 2న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జన గర్జన, కాంగ్రెస్ ఎన్నికల శంఖారావ సభను విజయవంతం చేయాలని, ఈ సభలో ముఖ్యఅతిథిగా భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ విచ్చేయుచున్నారని వైరా నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలిరావాలని టిపిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, టిపిసిసి కార్యదర్శి. కట్ల రంగారావు పిలుపునిచ్చారు. వైరాలో వారు నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు పాల్గొనిమాట్లాడారు. వైరా నియోజవర్గంతో పాటు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుక చౌదరి నాయకత్వంలో రాహుల్ గాంధీ సభకు లక్షరాదిగా కార్యకర్తలను తరలిస్తున్నామని వారి పేర్కొన్నారు. ఈ పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, రేచర్ల రాముడు, నంద్రు నాగరాజు, పానం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, రేచర్ల పుల్లయ్య, కంభంపాటి సత్యనారాయణ, రేచర్ల విశ్వనాథం, కట్ల శ్రీకాంత్, బుస రాంబాబు, రాయి హుస్సేన్, కొక్కిరేణి లింగయ్య, అంబడపూడి నాగరాజు, అబ్బూరి కాంతయ్య, యామాల భాస్కర్, పాగోలు హరీష్, ధీరావత్ రవికుమార్, బండ్ల కృష్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం బజారు లో పిల్లర్ నిర్మాణంపై ఫిర్యాదు

**తిరుమలాయపాలెం జూన్ 30 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ముత్యాలమ్మ గుడి వెళ్ళే దారి లో ఉన్న ప్రభుత్వ స్థలంలో అదే గ్రామానికి చెందిన గ్రామ దీపిక భర్త గోపోజు సామేలు ఏటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మించుటకు పిల్లర్ లేపడం జరిగిందని. దీనిపై అదే గ్రామానికి చెందిన దామల్ల సామేలు తిరుమలాయపాలెం ఎంపీడీవో, జయరాం నాయక్ పిండిప్రోలు గ్రామపంచాయతీ కార్యదర్శి బాలాజీ లకు ఈ అక్రమ నిర్మాణంపై విచారణ చేసి నిర్మాణాన్ని ఆపాలని శుక్రవారం ఫిర్యాదు చేశారు.



## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణి

**కల్లూరు,జూన్ 30(మనం న్యూస్):** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు స్థానిక సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్స్ పంపిణి చేశారు. స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ,రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారధి సొంత ఖర్చులతో ఉపాధి హామీ కూలీలకు వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. కూలీల కష్టసుఖాలను తెలుసుకుని, పెరుగుతున్న ఎండ తీవ్రతల దృష్ట్యా కూలీలకు వాటర్ బాటిల్ అందించడం హర్షనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్ , రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సింగిశాల ప్రసాద్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొమ్మినేని నరసింహారావు, పుసులూరి శ్రీనివాసరావు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



## 8వవార్డులో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ పర్యటన

**సత్తుపల్లి టౌన్, జూన్ 30 ( మనం న్యూస్ ):** సత్తుపల్లి పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు ఎన్టీఆర్ కాలనీ లో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా ప్రజల వద్దకే వెళ్లి 8వ వార్డ్ ప్రజల సమస్యలు, వార్డులోని సమస్య లు అడిగి తెలుసుకుంటున్న సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ చైర్మన్ ఉమామహేశ్వరరావు, 8వ వార్డు కౌన్సిలర్ చాంద్ పాషా, సత్తుపల్లి బిఆర్ఎస్ పట్టణం అధ్యక్షుడు రఫీ, తడికమళ్ళ ప్రకాష్ రావు, మదీనా పాషా, సుభాని, సలీమ్, 8వ వార్డు ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థిని,విద్యార్థులకు ప్లేట్-గ్లాస్ పంపిణీ

**ఖమ్మం రూరల్, జూన్ 30(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం,ముత్తగూడెం,అరేకొడు,చింతపల్లి,కొండాపురం గ్రామాల ప్రభుత్వ పాఠశాలను,అంగన్వాడీ కేంద్రలను సందర్శించి విద్యార్థిని,విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కొరకు కందాళ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్లేట్-గ్లాస్ స్వయంగా ప్రతి ఒక్క విద్యార్థికి అందించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు ప్రధానోపాధ్యాయులు జెడ్పిటిసి వరప్రసాద్ సూడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ జరుపల లక్ష్మణ్ ఆర్ఎస్ఎస్ కన్వీనర్ వెంకన్న మరేమ్మగుడి గుడి చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు వెంపటి రవి కొప్పుల ఆంజనేయులు ముత్యం కృష్ణారావు మై వెళ్లి నారపాటి రమేష్ గరుడ రమేష్ మురళి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## యేసు సేవలు మరువలేనివి

### --పారిశుధ్య కార్మికుడికి సన్మానం

**సత్తుపల్లి టౌన్, జూన్ 30 ( మనం న్యూస్ ):** పారిశుద్ధ్య కార్మికుడిగా ఇనుపనూరి ఏసు చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేనివని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. శుక్రవారం సత్తుపల్లిలోమున్సిపాలిటీ కార్మికుడిగా పదవి విరమణ చేసిన యేసు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మహేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పనిచేసి పదవి విరమణ చేసిన పారిశుధ్య కార్మికుడు ఏసు నిత్యం వార్డులను పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం కృషి చేశారాన్నరు. ఇనపనూరి యేసు ప్రజలందరికీ గుర్తుండిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, సత్తుపల్లి మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, సూపర్వైజర్లు, పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్ట్ వితరణ

**కల్లూరు టౌన్ జూన్ 30(మనం న్యూస్):** కల్లూరు పట్టణ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాఠశాలలోని 60 మంది విద్యార్థులకు టై, బెల్ట్ లను లెన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చలువాధి నగేష్ ప్రధానం చేశారు.అనంతరం చలువాది నగేష్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం లో కొంతమంది విద్యార్థులకు క్రీడాలలో, టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన వారికి ఆర్థికంగా ప్రోత్సాహం ఇచ్చామని, ఈ విద్యా సంవత్సరానికి పదవ తరగతిలో 9.5 జిపిఎ సాధించబోయే విద్యార్థులకు 5000 పారితోషికం అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ స్థానిక కల్లూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు దారా సురేష్, ఉపాధ్యక్షులు గంగుల నారాయణరావు, లైన్స్ క్లబ్ సభ్యులు కొప్పవరపు నరసింహారావు, ఇందోజు రమేష్ మరియు ఉపాధ్యాయులు, స్టాఫ్ ప్రెసిడెంట్ మెడరాజు శ్రీనివాస్,పి ఈ టీ వీరరాఘవయ్య పాల్గొన్నారు.

## పలు వార్డుల్లోని పర్యటించిన మున్సిపల్ చైర్మన్

**సత్తుపల్లి టౌన్, జూన్ 30 ( మనం న్యూస్ ):** సత్తుపల్లి హనుమాన్ నగర్ 5వ వార్డ్ లో స్థానిక వార్డు కౌన్సిలర్ నరుకుల్ల మమత, శ్రీను ఆధ్వర్యంలో, 13 వ వార్డులోని అద్దంకి అనిల్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా..వార్డ్ లో ఉన్న సమస్యల గురించి, గృహలక్ష్మి పథకం అమలుపై ప్రధానంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# పాలేరులో టిఆర్ఎస్ ఖాళీ

## సీనియర్ నాయకులు శివరామ కృష్ణ

## పొంగులేటి తెలంగాణ జన గర్జన సభకు కట్టడి చేస్తున్న అధికార పార్టీ



**తిరుమలాయపాలెం జూన్ 30 (మనం న్యూస్) :** కాంగ్రెస్ సునామీ తో నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఖాళీ అవుతుందని సీనియర్ నాయకులు శివరామ కృష్ణ అన్నారు.తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి చెందిన సెకండ్ క్యాడర్ లీడర్లతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు జులై రెండో తారీకు జరిగే కాంగ్రెస్ పార్టీ జన గర్జన సభ కు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు వివరించారు. ఇప్పటికే కూసుమంచి, తిరుమలయపాలెం నేలకొండపల్లి,ఖమ్మం రూరల్ మండలాలకు చెందిన నాయకులు సమావేశాలయ్యారనేది బహిరంగ రహస్యమే. అధికార పార్టీకి చెందిన నేతలు సభకు వెళ్లకుండా ఇప్పటికే క్యాంపు కార్యాలయంలో సమావేశమై నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఆ దిశగా వాహనాలు అందుబాటులో లేకుండా చేస్తున్నరాన్నరు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన సభకు ఎలా వెళ్లాలి,జనాన్ని ఏ విధంగా తరలించాలి అనే వ్యూహాత్మక అడుగులు వేస్తూ పొంగులేటి అనుచరులు ముందుకు సాగుతున్నారు. ఇంటెలిజెన్స్, నిఘవర్గాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేస్తూ అధికార పార్టీని అలర్ట్ చేస్తున్నాయన్నారు. ఇక గ్రామస్థాయి నాయకత్వం అదేవిధంగా మండల ఇన్చార్జిల ద్వారా జనాన్ని తరలించేందుకు పగడ్బందీ ప్రణాళికతో స్వచ్ఛందంగా వచ్చే జనం కోసం ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలో ఉన్నటువంటి సీనియర్ నాయకులు రేణుకా చౌదరి సంభాని చంద్రశేఖర్, బట్టి విక్రమార్కలు సొంత అనుచర గణం సహితం సభను సక్సెస్ చేసేందుకు ఉవిళ్లురుతుందని తెలిపారు. జూలై 2న జరిగే తెలంగాణ జనగర్జన సభకు రాహుల్ గాంధీ తో పాటు కేంద్ర రాష్ట్ర అతిరథ మహారథులు హాజరుకానున్నారన్నారు. ఈ సభ ద్వారా ఎన్నికలకు సమాయాత్తమవుతున్నట్లు ఇప్పటికే కాంగ్రెస్ స్పష్టం చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం సభ ద్వారా రాబోయే ఎన్నికలకు ఇది తొలి సభగా శంఖారావం పూరించనుందన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలు తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనూహ్యంగా ఆదరణ పెరగడంతో అధికార బిఆర్ఎస్ పార్టీ కొంత వెనుకడుగు వేయక తప్పని పరిస్థితి నెలకొంది. ఇక పాలేరు నియోజక వర్గంలో మరింత ఊపందుకుందన్నారు.ఇదే వరవడి కొనసాగితే రాబోయే రోజుల్లో అధికార పార్టీ పాలేరు నియోజకవర్గంలో ఖాళీ కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతోపాటు పొంగులేటి అనుచరులు పాల్గొన్నారు..



# బిఆర్ఎస్ తోనే తెలంగాణ ఆకాంక్షలు

**కారేపల్లి, జూన్ 30(మనం న్యూస్) :** బిఆర్ఎస్ తోనే తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలు నెరవేరుతాయని కారేపల్లి మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశంలో ఎక్కడ లేదన్నారు. కల్లబొల్లి మాటలతో అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాల సిద్ధమయ్యాయని, ఎన్నికల సమయంలో ఇలాంటివన్నీ సహజమని ఎన్నికలు పూర్తయిన తర్వాత ఇలాంటి వారంతా అజ్ఞాతంలోకి వెళ్ళిపోతారన్నారు. ప్రజలందరూ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేందుకు తమ ఆశీర్వాదాన్ని ఓట్ల రూపంలో తెలపాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మండల రైతు బంధు కన్వీనర్ ఈశాల నాగేశ్వరరావు, నాయకులు తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, తోటకూరి రాంబాబు, అడపా పుల్లారావు, బాణోత్ పద్మావతీ, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కె వి కృష్ణారావు



**తిరుమలాయపాలెం జూన్ 30 (మనం న్యూస్) :** స్థానిక బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య లు ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి వైద్యులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై ఒకటవ తారీఖున జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మాజీ బెంగాల్ ముఖ్యమంత్రి నిస్వార్థపరుడు, నిరాడంబరుడు, స్వాతంత్ర ఉద్యమంలో జైలు జీవితం గడిపిన మహా గొప్ప త్యాగశీలి అయినా డాక్టర్ బిపిన్ చంద్రరాయ్ మీద గౌరవ సూచికంగా ఆయన జన్మదినం అయినటువంటి జులై ఒకటో తేదీని జాతీయ వైద్యుల దినోత్సవం గా జరుపుకుంటున్నారు. డాక్టర్ బి సి రాయి గారు ముఖ్యమంత్రి హోదాలో ఉండి రోజుకి ఒక గంట మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు ఉచితంగా వైద్య సహకారం స్వతహాగా అందించేవారు.ఆయన సేవలకు గుర్తింపుగా అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డును బహూకరించారు. ఈరోజు వైద్యం వ్యాపారమైన సందర్భంలో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఎంతో కొంత పేద ప్రజలకు సేవ చేస్తే ఆయనకు నిజమైన నివాళులర్పించిన వారవుతారు. ప్రతి ఒక్క వైద్యులు తమ రోజు వారి కార్యక్రమం లో భాగంగా పేదలకు మంచి ఆరోగ్యాన్ని అతి తక్కువ ఖర్చులతో వైద్యం అందించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్స్ పెరుగు వెంకటరమణ యాదవ్, వల్లపు సోమరాజ్, బచ్చల పద్మాచారి, పగడాల నరేందర్,ఎస్కే మస్తాన్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కామ ప్రభాకర్, మాల మహానాడు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాకుమారి రామారావు, మాల మహానాడు యువజన సంఘం నాయకులు గుణమాల ఆంజనేయులు, జిల్లా నాయకులు గుమ్మడి రామకృష్ణ, గాదరి బాబు, చింతపల్లి వెంకటేశ్వర్లు, రాము తదితరులు పాల్గొన్నారు.

# జులై 2 న జరగబోయే జనగర్జన సభను విజయవంతం చేయాలి

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి విజ్ఞప్తి



**తిరుమలాయపాలెం, జూన్ 30 (మనం న్యూస్ ):** టీపీసీసీ ఆధ్వర్యం లో జులై 2 న సాయంత్రం 4 గంటలకు ఖమ్మం లో జరగబోయే జనగర్జన సభకు ఏఐసీసీ మాజీ ఉపాధ్యక్షుడు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ముఖ్య అతిధి గా హాజరు అవుతున్నారని, భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు కూడా ఉంటుందని, ఈ సభను విజయవంతం చెయ్యటానికి ప్రతి కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త కృషి చెయ్యాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి విజ్ఞప్తి చేశారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి లాంటి నాయకుడు కాంగ్రెస్ పార్టీ లోకి రావటం శుభపరిణామము అని, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకా చౌదరి నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందన్న ఆశాబావాన్ని వ్యక్తం చేశారు. టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం మాట్లాడుతూ కెసిఆర్ చేతి లో తెలంగాణ ప్రజలతో పాటు నాయకులు కూడా మోసపోయారని, ఈ రోజు కెసిఆర్ ఆర్ నిజస్వరూపం తెలుసుకున్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి లాంటి నాయకులు కాంగ్రెస్ లో చేరటం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు, ఈ కార్యక్రమం లో పాలేరు నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలు అనేక మంది పాల్గొన్నారు

# రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండి రమేష్



**నేలకొండపల్లి, జూన్ 30(మనం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన లక్ష రైతు రుణమాఫీని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవన్ లో పార్టీ మండల కమిటీ సమావేశం ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాని మోడీ, రైతాంగ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ అమలుపట్ల నిర్లక్ష్యం కారణంగా పెరిగిన అప్పుల భారంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తీసుకున్న అప్పుకి వడ్డీలు రెట్టింపు కావడంతో మాఫీ చేస్తారో లేదోనని భయంతో రైతులు దిగులు చెందుతున్నారన్నారు. రైతుల నుండి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్న నేటికీ బిల్లులు చెల్లించకపోవడంతో రైతాంగం వ్యవసాయ సాగుకు, పిల్లల చదువులకు, కుటుంబ ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మరోవైపు స్థానిక మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు తరలించి ఆరు నెలలకు పైగా గడుస్తున్న నేటికీ బిల్లులు చెల్లించకపోవడంతో చేతిలో చిల్లి గవ్వలేక అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. నైరుతి రుతుపవనాలు తెలంగాణ వ్యాప్తంగా విస్తరించాయన్న వాతావరణ శాఖ సమాచారంతో అందిన కాడికి అప్పులు చేసి తిరిగి వానకాలం సాగు విత్తనాలు నాటామన్నారు. వర్షాలు ఊరిస్తూ వెనక్కి తగ్గడంతో గత నాలుగు రోజులుగా మండుతున్న ఎండలతో నాటిన గింజలు మొలకెత్తుతాయో లేదోనని, అక్కడక్కడ మొలిచిన అవి బ్రతికే పరిస్థితి కనిపించడం లేదని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికే దుక్కులు, విత్తనాల పేరిట ఎకరానికి పదివేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టామని, వర్షాభావంతో నాటిన విత్తనాలు మొలకెత్తకపోతే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రైతుల పరిస్థితులను అర్థం చేసుకొని తక్షణమే లక్ష రుణమాఫీని అమలు చేయాలని, అకాల వర్షంతో నష్టపోయిన వరి రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం పరిహారం అందించి ఆదుకోవాలని, ధాన్యం బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం, పెండింగ్ చెరుకు బిల్లులను యాజమాన్యం వారు తక్షణమే చెల్లించాలని లేనియెడల రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పూనుకుంటామని హెచ్చరించారు. రైతాంగ సమస్యల పట్ల సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టే పోరాటాలలో రైతులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జూలై నెల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విస్తృతమైన పోరాటాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు, రైతు రుణమాఫీ వంటి అనేక సమస్యలపై పార్టీ కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, సిరికొండ ఉమామహేశ్వరి, బెల్లం లక్ష్మి, బండి రామమూర్తి, మారుతి కొండలరావు, డేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, గుగులోతు వీరునాయక్, శివరాజు పాల్గొన్నారు.

# ఖమ్మం నుండే బిఆర్ఎస్ పతనం ప్రారంభం



**ఖమ్మం, జూన్ 30(మనం బ్యూరో) :** తెలంగాణాలో చంద్రశేఖర్ రావు పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, ఖమ్మం నుంచే బీఆర్ యస్ పతనం ప్రారంభం అవుతుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. జూన్ 2న జరిగే తెలంగాణ జన గర్జన సభకు అగ్రనేత రాహుల్‌గాంధీ హాజరు కానున్నారని తెలిపారు. శుక్రవారం సాయంత్రం బహిరంగ సభాస్థలాన్ని పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్‌తో కలిసి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. ఏర్పాట్లు బాగున్నాయంటూ కితాబిచ్చారు. అనంతరం మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. సభకు ఆటంకాలు కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. అడ్డుకుంటే గోడలనైనా కూల్చి వేస్తామని, ఆటంకాలు కల్పిస్తే తొక్కేస్తామని హెచ్చరించారు . కొందరు యువకులు అంటున్నారు . వారు వాహనాలు ఇవ్వకపోయినా మాకు కాళ్ళు ఉన్నాయని అంటున్నారు . భట్టి విక్రమార్క 1300 కి .మీ యాత్ర చేసి స్ఫూర్తి నింపారు . మనం ఈ కొద్దీ దూరం నడవలేమా అని అన్నారు . వాళ్ళ ఆటంకాలను ప్రజలు గమనిస్తున్నారని వడ్డీతో సహా తీర్చుకుంటారని అన్నారు . గతంలోనే ఖమ్మం ప్రజలు 10 సీట్లకు ఒక్క సీటే బీఆర్ యస్ కు ఇచ్చారని, ఇప్పుడు ఉన్న ఒంటికన్ను శివరాసన్ కూడా గెలవడు..ఇంటికి పోవడం ఖాయమని అన్నారు. 15 వందల ఆర్టీసీ బస్సు లకోసం 2 కోట్ల రూపాయలు చెల్లించి తీసుకుంటామంటే ముందు సరే అన్న అధికారులు తర్వాత మంత్రి పువ్వాడ అజయ్ ఆదేశాలు మేరకు ఇవ్వడం లేదని అన్నారు. ఆర్‌టిసికి లాభం చేద్దామని తాము భావిస్తే మంత్రి ఇలా చేయడం సరికాదన్నారు.

**జిల్లాకు పొంగులేటి మూడో కన్ను**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ లో ఒక కన్ను రేణుక చౌదరి అయితే మరో కన్ను సీఎల్పీ నేత భట్టి అని, ఇప్పుడు మూడు కన్ను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని రేవంత్ రెడ్డి అన్నారు . మూడవ కన్ను పవర్ ఎలా ఉంటుందో తెలుసుగా అని చమత్కరించారు జిల్లాలో ఎలాంటి విభేదాలు లేకుండా అందరు ఒక్కటై పని చేయాలనీ అందుకు ఏఐసీసీ కూడా పరిశీలకులను పంపుతుందని అన్నారు . సభ నిర్వహణ కోసం పొంగులేటి తోడుగా ఇక్కడ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనేతలు కాకుండా ఏఐసీసీ బృందం ఒకటి ఉంటుందని పేర్కొన్నారు . సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ఆవిర్భావ సభ కంటే పది తలలు ఎక్కువగానే మా సభలో ఉంటారని, కావాలంటే లెక్క పెట్టుకోవచ్చని తెలిపారు. ఆటంకాలు కల్పించినంతమాత్రాన సభకు జనం రారని అనుకోవడం బిఆర్ఎస్ భ్రమేనని అన్నారు. ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు రోహిత్ చౌదరి , రాష్ట్ర నాయకులు మధు యాష్కీ , వి .హనుమంతరావు ,సీతక్క , బలరాం నాయక్ ,పొదెం వీరయ్య , మహేష్ కుమార్ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# ఆటంకాలు కల్పిస్తే కార్యకర్తలు ఆగుతారా...

(మొదటి పేజీ తరువాయి)

ఎలా పరిష్కారం చేస్తామో ఖమ్మం సభ వేదిక ద్వారా ప్రజలకు వివరిస్తాం. జులై 02న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభ తెలంగాణకు దశ దిశ నిర్దేశం చేసే విధంగా తమ సందేశం ఉంటుందన్నారు. ఏఐసీసీ దిశ నిర్దేశాల్లో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్విరామంగా సాగడం వెనక ఏఐసీసీ, పీసీసీ, డిసిసి, మండల, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి దాగి ఉందన్నారు. మార్చి 16న ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఎండకు ఎన్నాము, వానకు తడిసి ఎన్ని కష్టాలు ఎదురైనా తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చాలని అకుటిత దీక్షతో చేసిన పాదయాత్రకు ప్రజల ఆశీర్వాదమే నన్ను నడిపించింది.పాదయాత్ర ముగింపు సందర్భంగా ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా పాలేరు నియోజకవర్గం పొన్నెకల్లులో పైలాను నిర్మించిన పిసిసి సభ్యులు రాయల్ నాగేశ్వరరావు, స్థలదాత పుచ్చకాయల రామనాథంకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పిసిసి మాజీ అధ్యక్షులు విహెచ్ హనుమంతరావు మాట్లాడుతూ ఆరోగ్యం క్షీణించిన, మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా 109 రోజుల్లో 1360 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన భట్టి విక్రమార్కకు అభినందనలు తెలిపారు. బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చి నేడు అడవి బిడ్డలకు పోడు పట్టాలు పంపిణీ మొదలుపెట్టారు.ఇంటికో కొలువు, మూడెకరాల భూమి ఇస్తానని ప్రజలను దగా చేసిందన్నారు. తెలంగాణ ఇస్తే కాళ్లు కడిగి నెత్తిన పోసుకుంటాను అని సోనీయమ్మ దగ్గర మోకరిల్లిన కేసీఆర్ 10 ఏళ్ల అధికారం అనుభవించాక అహంకారం పెరిగి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను బంగాళాఖాతంలో పడేస్తానన్నాడనని, దొర పోకడకు నిదర్శనమన్నారు. దేశంలో రాష్ట్రంలో రానున్నది ఇందిరమ్మ రాజ్యమే. ప్రధాని మోడీ అవుట్ రాహుల్ గాంధీ ఇన్ అవుతారు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ మాట్లాడుతూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో కేసీఆర్ వెన్నులో వణుకు మొదలైందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన 24 లక్షల ఎకరాల భూమిని కేసీఆర్ భూ బకాసురుండిగా మింగాడన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు భట్టి పాదయాత్రలో మాభూమి మాకు కావాలని నినదించిన ప్రజలే ఎక్కువగా కనిపించారని, పోడు భూములకు పట్టాలు ఇప్పించాలని ఆదివాసి బిడ్డలు పాదయాత్రకు ఎదురొచ్చి స్వాగతం పలికి వేడుకున్నారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పాదయాత్రలో వెలుగు చూసాయన్నారు.



**పైలాన్ ఆవిష్కరణ**

సిఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం పొన్నెకల్లు గ్రామానికి చేరుకున్న సందర్భంగా పీపుల్స్ మార్చ్ పైలాన్ ను మాజీ పీసీసీ అధ్యక్షులు విహెచ్ హనుమంతరావు, ప్రజా పార్టీ అధ్యక్షులు గద్దర్ ఆవిష్కరించారు. కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్, పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, మహమ్మద్ జావిద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు బెల్లయ్య నాయక్, ఓయూజేఏసీ విద్యార్థి సంఘం చైర్మన్ లోకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామంలో ప్రారంభమైన పాదయాత్ర 17 జిల్లాలు, 36 నియోజకవర్గాలు, 750 గ్రామాలు చుట్టేసి ఖమ్మంలో జులై 02న జన గర్జన బహిరంగ సభ నాటికి 109 రోజుల్లో 1360 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి అవుతుంది.

# దశాబ్దాల నిరీక్షణకు తెర

(మొదటి పేజీ తరువాయి)

గిరిజనులు వ్యవసాయం చేసుకోలేక చాలా ఇబ్బందులు పడుతుండే వారని వారి సమస్యలను సీఎం దృష్టికి తీసుకొని వెళ్లగా భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలు కల్పించడానికి కంకణం కట్టుకొని గిరిజనుల అభివృద్ధి కోసం వారి కుటుంబాలు బాగుపడడానికి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని గిరిజనులకు పోడు హక్కు పత్రాలు అందించిన ఘనత సీఎం కే చెందుతుందని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కువ శాతం గిరిజనులు ఉండే జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని గిరిజనలు ఎక్కువ శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తారని వారికి హక్కు పత్రాలు కల్పించి వారి జీవనోపాధికి కృషి చేసినందుకు ఈ సందర్భంగా సీఎంకు నా నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రశేఖర రావు దయ వలన గిరిజనుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, ముఖ్యంగా గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలివ్వడం చాలా సంతోషంగా ఉందని ఇల్లెందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. ఆదివాసి గిరిజన బిడ్డలపై మరియు కుటుంబాలు, రైతులపై సీఎం చల్లని చూపుతో ఎన్నో సంవత్సరాల నుండి ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యలను తీర్చి గిరిజన రైతుల అభివృద్ధికి బాసటగా నిలిచారని అన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, గిరిజన రైతులు పోడుపట్టాల గురించే అడిగేవారని, గిరిజన రైతులకు మరియు ఆదివాసి బిడ్డలకు ఏ సమస్య ఉన్న వెంటనే తీర్చడానికి సిఎం ముందుండేవాడని తన నియోజకవర్గంలో అత్యధిక శాతం గిరిజన రైతులకు 15,298 పోడు పట్టాలు అందించిన ఘనత సీఎం కే చెందుతుందని, పట్టాలతోపాటు ప్రతి గిరిజన రైతుకు రైతుబంధు ఇస్తున్నారని, అలాగే గిరిజనులకు ఏ సమస్య ఉన్నా కలెక్టర్ ,పీవో, డీఎఫ్ఓ, దృష్టికి తీసుకొని వెళ్లడంతో పొడుపట్టాల యొక్క సమస్య తీరి గిరిజన రైతులకు పట్టాలు పంపిణీ చేయడంలో వారి యొక్క పాత్ర ముఖ్యంగా ఉందని, వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

ఎంఎల్ఏ వనమా... అనేక సంవత్సరాలుగా అడవి తల్లిని నమ్ముకొని జీవించే ఆదివాసి బిడ్డలకు, పోడు వ్యవసాయం చేసుకునే గిరిజనులకు పోడుపట్టాలు ఇచ్చి వారి జీవితానికి వారు జీవించడానికి భూమి హక్కు కల్పించారని, కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివాసి, బంజారా రైతులు అనేక సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకొని వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని, కానీ పోడు కొట్టుకోవడం నేరమని ఫారెస్ట్ వాళ్ళు ఇబ్బందులు గురి చేసే వారిని, దానితో గిరిజనులు వారి సమస్యను నా దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు ప్రత్యేకంగా డిఎఫ్ఓ తో సంప్రదించి గిరిజన రైతులు పోడువ్యవసాయం చేసుకోవడం తప్పు కాదని ప్రభుత్వం గిరిజనులకు హక్కులు కల్పించిందని అందుకు గిరిజన రైతులకు ఇబ్బందులు గురి చేయవద్దని చెప్పడం జరిగిందని, అయినా కొందరు గిట్టని వారు తమ మీద కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. నియోజకవర్గంలో గిరిజన రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను సీఎం దృష్టికి తీసుకొని వెళ్లానని ఆయన వెంటనే స్పందించి గిరిజనులు అందరికీ పోడు పట్టాలు ఇప్పించి వారికే భూమి యొక్క హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఈరోజు ఆ హామీని నెరవేర్చుకున్నారని, ఆదివాసీలకు బంజారాల కుటుంబాలకు సీఎం దేవుడు లాంటివాడని ఆయన అన్నారు.

ఐటిడిఏ పిఓ గౌతం పోట్రు.....జిల్లాలోని ఏజెన్సీ ఆదివాసి మండలాల్లో పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులకు భూమి హక్కులు కల్పించడానికి ప్రభుత్వం నిర్దేశించిన మార్గాల ప్రకారము గిరిజన రైతులకు పోడు పట్టాల పంపిణీ చేస్తున్నామని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ అన్నారు. మ గిరిజనులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న పోడు రైతుల భూ సమస్యలు నేటితో తీరిపోయింది అని, ఏ గ్రామానికి వెళ్లిన గిరిజనులు పోడు సమస్యల గురించి మొరపెట్టుకునేవారని ప్రతి సోమవారం జరిగే గిరిజన దర్బార్ లో కూడా ఎక్కువ శాతం పోడు భూముల గురించే దరఖాస్తులుఎక్కువ శాతం వచ్చేవని, అటవీ హక్కుల చట్టం 2005 సంవత్సరం ప్రకారం ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాలలో ఒక లక్ష 90 వేల ఎకరాలకు జిల్లాలో 1, 60 వేల పట్టాలు అందిస్తున్నామని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన రైతులకు 50 వేల పోడు పట్టాలు అందిస్తున్నామని అన్నారు. ఆదివాసి గిరిజన రైతులు పోడు వ్యవసాయం చేసుకొని వారి కుటుంబాలను పోషించుకోవడానికి భూమి యొక్క హక్కుపత్రాలు కల్పించడం చాలా సంతోషమని గిరిజనులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న భూముల యొక్క సమస్యలు తీరి వారి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకొని కుటుంబాలను పోషించుకుంటారని అన్నారు.

# ఉచిత హోమియోపతి వైద్య శిబిరం



**ఖమ్మం, జూన్ 30(మనం న్యూస్) :** డాక్టర్ కేర్ హోమియోపతి వారి సహకారంతో సాయి సదన్ అప్పర్ట్మెంట్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని విజయనగర్ కాలని సాయిబాబా టెంపుల్ దగ్గర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు . ఈ వైద్య శిబిరంలో సుమారు వంద మందికి పైగా కాలనీ వాసులకు ఉచితంగా డాక్టర్ కేర్ ఖమ్మం బ్రాంచ్ వారు హోమియోపతి మందులను ఇమ్యూనిటి బూస్టర్ డోసెస్ రూపంలో పంపిణీ చేశారు . ఈ సందర్భంగా డాక్టర్ కేర్ ఖమ్మం బ్రాంచ్ పిఆర్వో పి ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలు వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులతో చాలా ఇబ్బందులు పడుతున్నారని , ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులకైనా మా హోమియోపతి మందులతో శాశ్వత పరిస్కారం దొరుకుతుందన్నారు .ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కేర్ ఫార్మాసిస్ట్ ఎల్ రమేష్ , కాలనీ సెక్రటరీ బి భాను ప్రసాద్ , సాయిబాబ్ ఆలయ కమిటి మెంబెర్ టి కృష్ణంరాజు , కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు .

# గ్రూప్-4 పరీక్షలకు సర్వం సిద్ధం...కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్ జూన్ 30(మనం ప్రతినిధి):** గ్రూపు- 4 పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.జులై ఒకటో తారీకు న నిర్వహించబోయే గ్రూపు- 4 పరీక్షల కు హాజరవుతున్న యువతకు కలెక్టర్ ప్రత్యేక సూచనలు చేశారు. గ్రూపు -4 పరీక్షలకు జిల్లాలో 14 207 అభ్యర్థులు పరీక్షలు వ్రాయుచున్నందున 46 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 13 మంది ఉర్దూ మీడియం లో పరీక్ష వ్రాసే అభ్యర్థులు ఉన్నారని 36 స్క్రైబ్స్ ఉన్నారన్నారు.విద్యార్థులు ఒరిజినల్ హాల్ టికెట్ తో ఒక ఐడి ప్రూఫ్ తీసుకొని రావాలన్నారు పరీక్ష వ్రాయటంలో బ్లూ లేక బ్లాక్ పెన్ను ను మాత్రమే ఉపయోగించాలన్నారుపరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8 గంటల వరకే పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ అధికారులు బస్సులు నడపాలన్నారు ఉదయం 10 గంటలకు గ్రూప్-4 పరీక్ష ప్రారంభం కానున్నందున యువత సకాలంలో చేరుకోవాలని ఉదయం 9.45 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల లోనికి అనుమతిస్తామన్నారు. అదే విధంగా మధ్యహన్నాం 1 గంట వరకు విద్యార్థులు బస్సులలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.గ్రూప్-4 పరీక్ష అభ్యర్థులను మధ్యాహ్నం 2.15 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రం లోనికి అనుమతి ఇస్తామన్నారు.హాల్ టికెట్ పై ఫోటో ప్రింట్ కాని అభ్యర్థులు తమ మూడు పాస్ ఫోటోలపై గెజిటెడ్ అధికారులతో సంతకాలు తీసుకొని ఏదైనా ఒక ఐడి ప్రూఫ్ ను వెంట తీసుకొని రావాలన్నారు.పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయించాలని, త్రాగునీటి వసతి కల్పించాలని, నిరంతరంగా విద్యుత్ సరఫరా అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు బూట్లు వేసుకొని పరీక్షా కేంద్రాల లోనికి రాకూడదని, సెల్ ఫోన్ లకు ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని అధికారులను అదేశించామన్నారు.పరీక్షా కేంద్రంలో బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రూప్-4 పరీక్ష నిర్వహణకు జిల్లాను తొమ్మిది రూట్స్ గా విభజించామని, 18 మంది రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు అదే విధంగా 46 కేంద్రాలకు 46 మంది లైసెన్ ఆఫీసర్స్ నియమించడం జరిగిందని అదనంగా లైసెన్ ఆఫీసర్స్ రిజర్వుల్లో ఉంచామన్నారు.గ్రూప్-4 పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవగాహన కార్యక్రమం కూడా చేపట్టినట్లు కలెక్టర్ తెలియజేశారు

# మనం మహబూబాబాద్

## పన్నిభవాన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు



**మరిపెడ, జూన్ 30(మనం న్యూస్):** మరిపెడ మండలం దంట్లకుంటతండ గ్రామ పంచాతీయ పరిధిలోని గిరిజనుల ఆరాధ్యదైవం అయిన పన్ని భవాని (పన్నిదాది) అమ్మవారి ఆలయంలో గిరిజన ప్రజలు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు జలబిందెలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అక్కడ పన్ని భవాని అమ్మవారికి జలాభిశేకం చేసి పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా పాడి పంటలు, సుఖశాంతులతో చల్లాగా వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. కొందరి మహిళ భక్తులకు ఆలయం ముందు పోర్లుదండం పూజలు చేశారు. నేడు గ్రామంలోని బొడ్రాయి తృతీయ వార్షికోత్సవాన్ని స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై బొడ్రాయి పండుగను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుగులోతు భరత్ కుమార్, స్థానికులు భూక్య వెంకన్న, బానోతు పాండు. గిరిజన మహిళలు, పాల్గొన్నారు.

## వినతి పత్రాన్ని ఇవ్వడానికి వెళ్ళిన నాయకుల అక్రమ అరెస్టులు



**గార్ల జూన్30(మనం న్యూస్):** మండలంలో నిర్మించ తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న భూనిర్వసిత రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మానుకోట జిల్లా కేంద్రం లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కు వచ్చిన ఐటి,పురపాలక శాఖ మంత్రి కే టి ఆర్ కు వినతి పత్రాన్ని ఇవ్వడానికి వెళ్లిన మండలానికి చెందిన సిపిఎం, రైతు సంఘం నాయకులు, భాధిత రైతులను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకుని వన్ టౌన్ పోలీసు స్టేషను లో నిర్బంధించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని పుల్లూరు, బుద్దారం రెవెన్యూ గ్రామాలకు చెందిన సన్నా,చిన్నకారు గిరిజన పేద రైతులకు చెందిన భూములకు ఎకరానికి 10.50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తామని మూడు సంవత్సరాలు గడుస్తున్న అతి కొద్దీ మంది కి మాత్రమే నష్టపరిహారం చెల్లించారని మిగతా రైతులకు నేటి వరకు నష్టపరిహారం చెల్లించ లేదని ఆవేదన వెలిబుచ్చారు.పంట భూముల మీద నే ఆధారపడిన భూ నిర్వసిత రైతులు అటు నష్టపరిహారం అందక ఇటు పంట చేలలో పంటలు పండించు కునే అవకాశం లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అందోళన వ్యక్తం చేశారు.భూ నిర్వసిత రైతులు ఇద్దరు చనిపోయిన రైతు భీమా పథకం కింద ఎవౌంటు ఇంతవరకు రాలేదని వాపోయారు. ఎన్ని సార్లు జిల్లా అధికారులకు,మండల అధికారులకు గోడు వెల్లబోసుకున్న పరిహారాన్ని అందించలేదని చెప్పారు. మండలంలోని సీతంపేట సమిపంలో ఉన్న గార్ల పెద్ద చెరువు శిఖం భూములను కబ్జా నుండి కాపాడాలని, చెరువు చూట్టూ ట్రెంచ్ ఏర్పాటు చేయాలని,భూ నిర్వసిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మంత్రి కేటీఆర్ కు వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్తున్న నాయకులు, రైతుల ను అక్రమంగా నిర్బంధించడం హేయమైన చర్య అని అన్నారు.అరెస్టయిన వారిలో నాయకులు భాగం లోకేశ్వరావు,వి.మోహన్, బి.నంద్య,ఎ.సీతారాములు,శంకర్ పాల్గొన్నారు.

## ఎంపిపిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

### పోలీసులకు ఆదేశాలిచ్చిన కెటిఆర్



**గార్ల జూన్ 30(మనం న్యూస్):** జూన్ 22న స్థానిక అమరవీరుల స్మారకస్థూపం వద్ద ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ పై దాడికి పాల్పడిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఐటి పరిశ్రమల శాక మంత్రి కెటిఆర్ జిల్లా ఎస్పీని ఆదేశించారు. శుక్రవారం నాడు మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన పోడుభూములకు పట్టాల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన కెటిఆర్ ను ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ తో కలసి తనపై జరిగిన దాడి గురించి ఎంపిపి మూడు శివాజీ చౌహాన్ వివరించడంతో వెంటనే స్పందించిన కెటిఆర్ ఎంపిపి పై దాడికి పాల్పడి వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఎస్పీని ఆదేశించారు.

## ప్రజాసంఘాల నాయకుల ముందస్తు అరెస్టులు



**మహబూబాబాద్ జూన్ 30 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక సంఘం మంత్రి కేటీఆర్ పర్యటనను సక్సెస్ చేసేందుకు మహబూబాబాద్ పట్టణంలోని వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు మహబూబాబాద్ మున్సిపల్ వాట్ కౌన్సిలర్ సిపిఐ ఫ్లోర్ బి అజయ్ సారధి రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ సిపిఎం ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్యా లను మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాలకు ఆహ్వాన పత్రము ఉన్న సభలకు హాజరు కాకుండా అరెస్టు చేసినట్లు వారు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సాధన శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేషపల్లి నవీన్ సిపిఎం పట్టణ కార్యదర్శి సీతారాం నాయక్ నాయకులు చీపిరి యాకయ్య తదితరులనుక అరెస్టు చేసినట్లు చెప్పారు.

## మంత్రి కేటీఆర్ కు నరేష్ రెడ్డి తేనీటి విందు

### మరిపెడ మండలం పురుషోత్తమయగూడెంలో కేటీఆర్



**మరిపెడ, జూన్ 30(మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి కేటీఆర్ కు శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి మరిపెడ మండలంలోని పురుషోత్తమయాగూడెంలో తేనీటి విందు ఇచ్చారు. మానుకోటలో కార్యక్రమాలు ముగించుకున్న మంత్రి తిరుగుప్రయాణంలో పురుషోత్తమగూడెంలోని నరేష్ రెడ్డి ఇంటి వద్ద కాసేపు ఆగారు. ప్రాంత అభివృద్ధి వనరులు రైతుల స్థితి గతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన కు సర్పంచ్ నూకల అభివన్ రెడ్డి ఘన స్వాగతం పలకగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్, ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, ఆరూరి రమేష్, నన్నపునేని నరేందర్, హరిప్రియ, చల్ల ధర్మారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు, బీఆర్ఎస్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నూకల రంగారెడ్డి, మెంచు అశోక్, కాలం రవీందర్ రెడ్డి, అంబరీష, తదితరులున్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి మృతి



**పెద్దవంగర, జూన్ 30, (మనం న్యూస్) :** అప్పుల బాధతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారం రోజున మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన దళితుడు ఏనుగంటి సమ్మయ్య (31 సంవత్సరాలు) చేసిన అప్పులు తీర్చలేక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతూ మనోవేదనకు గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తీసుకుపోగా మరణించడం జరిగింది. ఇట్టి మరణం పై ఎలాంటి అనుమానం లేదని భార్య ఏనుగంటి కృష్ణవేణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. స్థానిక పోలీసులు పంచనామా నిమిత్తం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని వివరించారు,